# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణ కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన పట్నం నాగులు (42), కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సంవత్సరాల కాలం నుండి భార్య పద్మతో కుటుంబం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. పెద్ద మనుషుల సమక్షంలో కూడ గోడవల విషయమై మాట్లాడారు. శనివారం ఉదయం పని నిమిత్తం వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. చిన్నశంకరంపేట శివారు కస్తూర్బా గాంధీ పాఠశాల పక్కన గల చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. కాగా మృతుని అక్క లక్ష్మీ తన తమ్ముని మృతునిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయగా, లక్ష్మీ ఫిర్యాదు మేరకు చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృతునికి ఇద్దరు కుమారులు దశరథ్,రాంబాబులు ఉన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# అమ్మవారికి ఘనంగా శాఖాంబరి పూజ

**సిద్ధిపేట రూరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :**
సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శివాలయం సమీపంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఓం శ్రీ అసోసియేషన్ అధ్వర్యంలో 33వ వార్షికోత్సం సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత నవరాత్రోత్సలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా అదివారం అమ్మవారికి శాఖాబంరి, కుంకుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పూజ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, అసోసియేషన్ సభ్యులు కుందారం శ్రీనివాస్, చింత శ్రీనివాస్, వకులభరణం అశోక్‌కుమార్, సిద్దుల వరప్రసాద్, నాయకం కరుణాకర్, నాగేందర్, శ్రీనివాస్, సిద్దుల శ్రీనివాస్, నారోజు వెంకటచారి, గట్టయ్య, బైరయ్య, యాదయ్య, వడ్డెపలి సూర్యనారాయణ, మాడిశెట్టి ధీరాజ్, జిల్లా ఉదయ్, సంకీర్తన్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**-కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**

**మెదక్ అర్బన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** చెడుపై సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి అని, దసరా పండుగను జిల్లా ప్రజలు కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శినిలు ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, చేపట్టే ప్రతి కార్యక్రమంలో విజయాలు చేకూరాలని అన్నారు.

## దసరా రోజు పాలపిట్ట దర్శనం



పాలపిట్ట దృశ్యం

**చౌటకూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దసరా పర్వదినం రోజున పాలపిట్టను చూడటం హిందువులు అదృష్టంగా భావిస్తూ ఉంటారు. పూర్వం పాండవులు అరణ్యవాసాన్ని ముగించుకుని యాదృశ్చికంగా విజయ దశిమి రోజున రాజ్యానికి తిరిగి వస్తుండగా పాలపిట్ట కానవచ్చిందట. దసర పండగ రోజు పాలపిట్ట కనిపించడంతో నాటినుంచి పాండవులకు అన్ని విజయాలే కలిగాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. నాటినుంచి దసరారోజు పాలపిట్టలను చూడటం శుభసూచికంగా భావిస్తూ వస్తున్నారు. దసరా రోజు ప్రజలు అడవుల వెంట పాలపిట్టను చేసేందుకు వెళుతూ ఉంటారు.

## ఘనంగా ముగిసిన అంతర్‌రాష్ట్ర భజన పోటీలు

**-విజేతగా గద్వాల జోగులాంబ జిల్లా**



జోగుళాంబ గద్వాల భజన మండలికి మొదటి బహుమతిని అందచేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం పట్టణంలోని భవానీ మాత భజన మండలి ఆధ్వర్యంలో భజన పోటీలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన అంతర్‌రాష్ట్ర భజన మండలి పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి భజన మండలి సభ్యులు హాజరై పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో భాగంగా మొదటి బహుమతిని పార్దిపూర్ జోగులాంబ గద్వాల జిల్లా భజన మండలి విజేతగా నిలువగా నిర్వాహకులు 51వేలు, ద్వితీయ బహుమతిని కర్నాటకలోని బీదర్‌కు చెందిన బసవేశ్వర భజన మండలి నిలువగా 41వేలు, తృతీయ బహుమతిని కర్నూల్ జిల్లాకు చెందిన శివసాయి భజన మండలికి 31వేలు, నాలుగవ స్థానంలో ఉన్న భజన మండలికి 25వేలు, 5వ స్థానంలోఉన్న భజన మండలికి 2వందల రూపాయల నగదు బహుమతిని నిర్వాహకులు అందచేశారు.

## బండి సంజయ్‌ని కలిసిన జెఎస్ఆర్



బండి సంజయ్‌ని కలిసిన జెఎస్ఆర్

**హుస్నాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్‌కు పార్టీ కరీంనగర్ అసెంబ్లీ టికెట్టు కేటాయించిన సందర్భంగా ఆదివారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మహాశక్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎంపిటిసి



కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపిటిసి సభ్యులు, నాయకులు

**చౌటకూరు, 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు ఎంపిటిసి సభ్యులు సరిత భూపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. శనివారం రాత్రికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు తన అనుచరులతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులను మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా కండవాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వర్కల రమేష్, మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, నాయకులు సుభాష్‌రెడ్డి, కైసర్ శ్రీనివాస్ ముదిరాజ్, రామాగౌడ్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారు బైక్ ఢీ.. ఒకరు మృతి

**దుబ్బాక, అక్టోబర్ 22,ప్రభాతవార్త :** కారు,బైక్ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన రాజక్కపేట శివారులో జరిగింది. ఎస్సై గంగరాజు కథనం ప్రకారం.. రాజక్కపేట గ్రామానికి చెందిన ముదిగొండ భాస్కర్(26) ఆదివారం ఉదయం మోటార్‌సైకిల్‌పై పూలు తీసుకురావడానికి దుబ్బాకకు వెళ్తుండగా మార్గమధ్యలో రాజకపేట శివారులోగల మూల మలుపులో ఎదురుగా వస్తున్న ఎకో కార్ డ్రైవర్ సూర్య అజాగ్రత్తగా నడపడం వల్ల ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో భాస్కర్‌కు తీవ్ర గాయాలు కావడంతో దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందాడు. మృతుడి తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతుడికి ఇంకా పెళ్లి కాలేదు. మృతుడు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ సంస్థలో జాబ్‌చేస్తున్నాడు.

# జిల్లాలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు అద్దంపట్టే సద్దుల బతుకమ్మ పండగను జిల్లాలోని అయా గ్రామాల్లో మహిళలు అదిమవారం అంగరంగ వైభవ ంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు సాగిన బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా అదివారం సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. గునుగు, తంగెడు, బంతి,చామంతి తదితర పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన వీధుల్లోని చౌరస్తాలవద్ద పెట్టి లయబద్దంగా చప్పట్లు చరుస్తూ గౌరిదేవిని కోలుస్తూ పాటలు పాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి పెద్దఎత్తున్న గ్రామాల్లోని చెరువులకు తరలివెళ్లారు. చెరువుల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేయడానికి పెద్దఎత్తున్న మహిళలు,చిన్నారులు, పెద్దలు తరలిరావడంతో జనంతో కిటకిటలాడాయి.తమవెంట తెచ్చుకున్న పిండి వంటలను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆరగించారు.

**సిద్దిపేటలో...**
సిద్దిపేట జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలను చివరి రోజు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడలీల వద్ద పెట్టి బతుకమ్మ పాటలు పాడి అడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి కోమటి చెరువుకు తరలివెళ్ళారు. బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి మహిళలతో పాటు చిన్నా పెద్దా అంతా తరలిరావడంతో కోమటి చెరువు ప్రాంతం జనంతో నిండిపోయింది. ఎటు చూసినా జనం కనిపించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం తమవెంట తెచ్చుకున్న పిండి వంటలను ఒకరికి ఒకరు పంచుకున్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే సమయంలో అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ముందు జాగ్రత్తగా గజఈత గాళ్ళను ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యం, విద్యుత్ నిలిచిపోతే ఇబ్బందులు ఎదురవకుండా జనరేటర్ ఏర్పాటు చేశారు.

**సద్దుల బతుకమ్మ సంబరాల్లో అడి పాడిన మంత్రి సతీమణి**
జిల్లా కేంద్రంలోని మంత్రి హరీష్‌రావు సతీమణి శ్రీనిత, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కొండం కవితసంపత్‌రెడ్డిలతో కలిసి సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొని అడిపాడారు. పట్టణంలోని వివిధ వార్డులతో పాటు మంత్రి క్యాంపు కార్యాలయంలో అమె బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మను కోమటిచెరువులో నిమజ్జనం చేశారు.

**స్వాగతం పలికిన మంత్రి హరీష్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు**
కోమటిచెరువు వద్ద మంత్రి హరీష్‌రావు, కౌన్సిలర్లు, అధికారులు, వివిధపార్టీల నాయకులు ప్రజలకు స్వాగతం పలికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

**పకడ్బంధీగా ట్రాఫిక్ ఏర్పాట్లు**
కోమటి చెరువుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాపిక్ పోలీసులు పకడ్బంధీ చర్యలు చేపట్టారు. వాహనాలు వెళ్లడానికి, బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వెళ్లడానికి, పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ ట్రాఫిక్ మళ్లింప జేయడంతోపాటు పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. కోమటి చెరువు వెళ్లే వాహనాలను మెదక్ రూట్లో వెళ్లేలా దారి మళ్లించారు. ట్రాఫిక్ పోలీసుల ముందు జాగ్రత్త చర్యలతో ప్రజలకు అంతరాయం కలగలేదు. చెరువు వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**గ్రామాల్లో...**
**సిద్దిపేట అర్బన్/చిన్నకోడూరు/కొముురవెల్లి/నంగునూర్/మిరుదొడ్డి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :**
సిద్దిపేటరూరల్, సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట మండలాల్లోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను అదివారం ఘనంగా నిర్వహించారు. అయా మండలాల్లోని గ్రామాల్లో చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

**తొగుటలో...**
తొగుట మండలం కాన్గల్, తొగుట, బంజేరుపల్లి తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించారు. అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక్కచోట పెట్టి బతుకమ్మ ఆడి గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం గౌరీ పూజ నిర్వహించి, వెంట తెచ్చుకున్న సద్దులను ఆరగించారు.

**చిన్నకోడూరులో...**
చిన్నకోడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో 7 రోజుల్లో శుక్రవారం ఘనంగా సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. 9వ రోజు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక్కచోట చేర్చి మహిళలు బతుకమ్మ ఆడారు. తొమ్మిది రోజుల్లో గోనెపల్లి, రామునిపట్ల, ఇబ్రహీంనగర్, మేడిపల్లి, అనంతసాగర్,రామంచ, చంద్లాపూర్, మైలారం, చెలుకలపల్లి, గంగాపూర్, విఠలాపూర్ తదితదిర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వైభవంగా జరుపుకున్నారు. కాగా మండల పరిధిలోని చంద్లాపూర్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ పాల్గొన్నారు. స్వగ్రామంలో మహిళలతో కలిసి బతుకమ్మ అడిపాడారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలది అని అమె తెలిపారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ రవిగౌడ్, ఎంపిటిసి దుర్గారెడ్డి, అల్లీపూర్ సొసైటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రమౌళిగౌడ్ టిఆర్ఎస్‌వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నంగునూరులో...**
నంగునూరుమండలంలోని ముండ్రాయి, పాలమాకుల, బద్దిపడగా, సిద్దన్నపేట, నంగునూర్, గట్లమల్యాల, ఘనపూర్, ఖాతా, నర్మెట, మైసంపల్లి, నాగరాజుపల్లి తదితర గ్రామాల్లో అదివారం సద్దుల బతుకమ్మ పండుగన ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలు కోసుకొచ్చి అందంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజించి బతుకమ్మ ఆడారు. గ్రామాల్లో ఎక్కడ చూసిన బతుకమ్మ అట పాటలు మార్మోగాయి. అనంతరం బతుకమ్మలతో ర్యాలీగా వెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు. పండుగ సందర్భంగా చెరువులవద్ద గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, లింగంగౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న మంత్రి హరీష్‌రావు సతీమణి శ్రీనిత

**కొముురవెల్లిలో...**
మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను అదివారం మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరవమ్మను పూజించి ప్రధాన వీధుల్లో పెట్టి లయబద్దంగా చప్పట్లు చరుస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం గ్రామ శివారుల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మండల పరిధిలోని కొముురవెల్లి, తపాసుపల్లి, గౌరవారం, ఐనాపూర్, రాసులాబాద్, లెనిన్‌నగర్, ఐనాపూర్, గురవన్నపేట, కిష్టంపేట తదితర గ్రామాల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కాగా మల్లన్న అలయం వద్ద బతుకమ్మ స్థలంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మపాటలతో సంబరాలు జరుపుకున్నారు. 15 ఫీట్లకుపైగా తయారు చేసిన బతుకమ్మను మండల కేంద్రంలో బత్తిని నాగరాజుగౌడ్ కుటుంబ సభ్యులు డీజె పాటలతో అడపడుచులు అటపాటలు అడుకుంటూ ఎంతో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

**బెజ్జ ంకిలో...**
మండలంలోని ఆయా గ్రామాల్లో అదివారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

**మిరుదొడ్డిలో...**
మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలతో అందంగా పెద్ద బతుకమ్మ పేర్చి అయా గ్రామాల్లో చావిడిల వద్ద వీధులలో బతుకమ్మ అడిపాడారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అయా గ్రామాల్లోని చెరువులో పోయిరా బతుకమ్మ అంటూ చల్లంగా అశీర్వదించు అంటూ మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అయా గ్రామాల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువుల వద్ద పిల్లలు, పెద్దలు, మహిళలు సందడి కోలాహలం నెలకొంది. అయా గ్రామ పంచాయతీల పాలకవర్గాలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువుల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు.

**నంది కందిలో...**
**సదాశివపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:**
మండలంలోని నంది కంది గ్రామంలో బతుకమ్మ సంబరాలను సర్పంచ్ కుందేన రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అందంగా అలంకరించుకున్న బతుకమ్మలచుట్టూ మహిళలు పాటలుపాడుతూ ఆటలు ఆడుతూ సంబరాలను ఘనంగాజరుపుకున్నారు. కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ సునీల్, ఎంపిటిసి సభ్యులు సునీత సుధాకర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చంద్లాపూర్‌లో బతుకమ్మ అడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మల



కొముురవెల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నందికందిలో బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న మహిళలు

# గజ్వేల్‌లో సిఎం కెసిఆర్‌పై ఈటెలను బరిలోకి దింపిన బిజెపి

**దుబ్బాకలో మరోసారి పోటీకి దిగుతున్న రఘునందన్‌రావు.. ఎటూ తేలని సిద్దిపేట, హుస్నాబాద్ అభ్యర్థులు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం బిజెపి అధిష్టానం జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. అందరూ ఊహించినట్లే గజ్వేల్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా మాజీ మంత్రి ఈటెల రాజేందర్ పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. దీంతో సిఎం కెసిఆర్‌పై పోటీకి ఈటెల రాజేందర్ సై అంటున్నారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు పేరును ఖారారుచేసింది. అంతకు ముందు రెండుమార్లు పోటీచేసి ఓటిమిచెందిన రఘునందన్‌రావు 2020లో జరిగిన ఉపఎన్నికలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. నాల్గోసారి అదృష్టాన్ని పరిష్కరించుకోవడానికి బరిలోకి దిగుతున్నారు. హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఇటు అశావహులు, అటు పార్టీ శ్రేణులు అత్రుతతో ఎదురుచూస్తున్నారు. సిద్దిపేటనుంచి పార్టీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి,నరోత్తంరెడ్డి, విద్యాసాగర్, మరి కొందరూ దరఖాస్తు చేసుకున్నారు. అలాగే హుస్నాబాద్ నుంచి బొమ్మ శ్రీరాం చక్రవర్తి, సురేందర్‌రెడ్డి, మంజులతో పాటు మరి కొందరూ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. హుస్నాబాద్, సిద్దిపేట బిజెపి టికెట్‌ను ఎవరిని వరిస్తుందో మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

# బిఆర్ఎస్ నాయకులకే ప్రభుత్వ పథకాలు

**మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్**

**జహీరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ నాయకులకే ప్రభుత్వ పథకాలు అందాయని, అర్హులైన పేదలకు పథకాలు ఆమడ దూరంలో ఉన్నాయని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం పట్టణంలో నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ తాను వ్యక్తిగతంగా ఎవరిని విమర్శించనని, తన పనిపైనే తనకు నమ్మకం ఉందన్నారు. వస్తున్నా...మీకోసం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 98 గ్రామాల్లో పర్యటించినట్లు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి ఆధ్వానంగా ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన ప్రజాప్రతినిధులను అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామాల్లోని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిన దాఖాలాలు లేవని మండిపడ్డారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు వచ్చేలా తనవంతు కృషిచేస్తానన్నారు. ట్రైడెంట్ చక్కర కర్మాగార యాజమాన్యం రైతులకు 9 కోట్ల రూపాయలు చెల్లంచాల్సి ఉందని, రైతులకు బకాయి డబ్బులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. దశాబ్ద కాలంలో కేసిఆర్ చేసిన హామీల ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, సోనియాగాంధీ మాట ప్రకారం తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను ప్రజలు విశ్వసిస్తున్నారని, 6గ్యారంటీలను అధికారంలోకి రాగానే అమలు చేయడం ఖాయమన్నారు. నియోజకవర్గ ప్రజలు మాజీ మంత్రి చంద్రశేఖర్ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి ఉజ్వల్‌రెడ్డి, జహీరాబాద్, ఝరాసంగం మండలాల పార్టీ అధ్యక్షులు పి.నరసింహారెడ్డి, హనుమంతరావు పాటిల్, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, నాయకులు ఎంజి రాములు యాదవ్, మురళీకృష్ణగౌడ్, నరసింహారెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రశేఖర్

## నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎర్రగొల్ల మురళీధర్‌యాదవ్

**నర్సాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మున్సిపల్ చైర్మన్ మురళీధర్‌యాదవ్‌ను బిజెపి అధిష్టానం ప్రకటించింది. మరళీయాదవ్ రాజకీయంగా అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. కండక్టర్‌స్థాయి నుండి నర్సాపూర్ సర్పంచ్‌గా మూడు పర్యాయాలు కొనసాగారు. టిఆర్ఎస్ పార్టీలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగి ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ప్రసుతం ఆయన నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

**మురళీయాదవ్ అభ్యర్థిత్వంపై పార్టీ నేతల వ్యతిరేకత**

**నర్సాపూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా మురళీధర్‌యాదవ్ అధిష్టానం ప్రకటించడం పట్ల తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నాయకులు రఘువీరారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం వారు నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఇతర పార్టీ నుండి వచ్చిన వ్యక్తికి నర్సాపూర్ బిజెపి టికెట్టు కేటాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపిలో ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తమను కాదని ఈ మధ్యనే పార్టీలో చేరిన మురళీయాదవ్‌కు కేటాయించడం సరికాదన్నారు. ఈ ఎన్నికల్లో మురళీయాదవ్‌ను యధావిధిగా ఎన్నికల బరిలో ఉంచితే మేము ఆయన కోసం పని చేయబోమని వెల్లడించారు. నర్సాపూర్ నియోజకవర్గం గురించి ఎన్నికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటెల రాజెందర్‌కు ఏమి తెలుసని అన్నారు. నర్సాపూర్ నాయకులతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా బిజెపి అధిష్టానం నర్సాపూర్ టికెటు విషయంలో మరోమారు ఆలోచించాలని అన్నారు.అయితే బిజిపి పార్టీకి శక్తి వంచన లేకుండా కృషిచేస్తున్న వారికే కేటాయించాలని వారు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో గుండం శంకర్, రవిగౌడ్, నర్సింలు, నాగేశ్‌గౌడ్, ఎల్లం, అరవింద్‌గౌడ్,అశోక్, ప్రేమ్‌కుమార్ యాదవ్, బాల్‌రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం : ఆదం సంతోష్



అడ్డగుట్టలో ఇంటింటికి పాదయాత్ర నిర్వహిస్తున్న సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ తదితరులు

అడ్డగుట్ట, అక్టోబర్ 22 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ దీమా వ్యక్తం చేశారు. ఆదివారం అడ్డగుట్ట డివిజన్‌లోని లోహియ నగర్, ఏ,బి,సి, డి,సెక్షన్లు, వడ్డెర బస్తీ, నందనార్ నగర్, తుకారాంగేట్, కొండా రెడ్డి నగర్ పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆదం సంతోష్‌కు మద్ధతు తెలిపారు .ఈ ఎన్నికలో ్ల కాంగ్రెస్ అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ నిర్వహించిన పాదయాత్రకు అనూహ్యస్పందన లబించింది. సికింద్రాబాద్‌లో పద్మారావు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. కుటంబ పాలను స్వస్తి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఆదం ఉమా దేవీ, ఎన్.ఎస్.యు.ఐ.రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్, కాంగ్రెస్ నేతలు అనీల్, జయరాజ్, సందీప్, గంట రాజు సాగర్, వాహిద్, కొమురమ్మ, చంద్రకళ, నర్సమ్మ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో గులాబి జెండా ఎగరవేస్తాం : లాస్య



6వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కంటోన్మెంట్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: అన్నివర్గాల ప్రజల దీవెనలతో కంటోన్మెంట్‌లో గులాబి జెండా ఎగరవేస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. ఆదివారం 6వ వార్డులోని ఎల్ఐసీ కాలనీ, బ్యాంక్ కాలనీ, సిఖ్ విలేజ్, మస్తాన్ హోటల్, కుమ్మరిగుట్ట, తాడ్‌బండ్ పరి సర ప్రాంతాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్‌తో కలిసి విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా లాస్య మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్నలాగా తాను కూడా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దీనా నాథ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, జయరామ్, యశ ంత్, నరహరి, క్రిష్ణ, హేమలత, సాయిచరణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో అన్నదానం



ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకుడు సురేష్‌యాదవ్

హైదరాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త: శ్రీభవానీ పాస్ట్‌ఫుడ్ సెంటర్ 23వ వార్షికవేడుకల సందర్భంగా ఆదివారం ఫీవర్ ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం జరిగింది. బిజెపి సీనియర్ నాయకుడు సురేష్‌యాదవ్, నిర్వాహకుడు రాజు నాయుడు, ఉషారాణి, విజయ్, వంశీ, కావ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా వార్షిక వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కూకట్‌పల్లిలోఘనంగా బతుకమ్మ వేడుకలు



కూకట్‌పల్లిలో ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్‌రావు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన పెద్ద బతుకమ్మ

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 22, ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంతంలో సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గంలో గతవారం రోజులుగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా కూకట్‌పల్లి ప్రాంతంలో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. కూకట్‌పల్లి ప్రాంతంలో ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్, పారిశ్రామికవేత్త కురుమయ్యగారి కొండలరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద బతుకమ్మను తయారుచేసి ఊరేగింపుగా తరలి వెళ్ళి ఐడియల్ చెరువులో నిమజ్జనం చేశారు.

## కనక దుర్గమ్మ ఆలయంలో యజ్ఞం చేస్తున్న భక్తులు



బేగంబజార్,అక్టోబర్ 22ప్రభాతవార్త: దేవిశరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని పురానాపూల్ స్వామి వివేకనందనగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో ఆదివారం భక్తి శ్రద్దలతో పూజలు చేశారు.దుర్గాష్టమిన్ని పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలోఅమ్మవారి అభిషేకాలు, యజ్ఞపూజలు చేశారు.ఆలయ ప్రధానఅర్చకులు సంతోషచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా అమ్మవారి ఆలయం లో పందుల గోపాల్ ఆధ్వర్యంలో యజ్ఞపూజ చేశారు.బస్తీ కమిటి అధ్యక్షులు ఎంపి సదానంద్,ప్రధాన కార్యదర్శి పెంజర్ల శ్యామ్‌కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేష్, వి.లక్ష్మన్ పాల్గొన్నారు.కాగా జిహెచ్ఎంసి బిఆర్ఎస్ యూనియన్ నాయకులు గడ్డం ఎల్లయ్య అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మీగణపతి దేవాలయంలో మహాకుంభాబిషేక మహోత్సవం

చిక్కడపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్ శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో మహాకుంభాబిషేక మహోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం పూర్వ చైర్మన్ బిఎన్.శ్రీనివాస్‌రావు యాదవ్, అర్చకులు కాశీనాథ్‌శర్మ, గోపాలా చార్యులు, భవానీ ఆచార్యులు, రామాచార్యులు, జగన్మోహనాచార్యులు, ధర ్మకర్తలు ఎఎస్‌వి. రమణమూర్తి, సి.వెంకటగోవిందరావు, ఓ.మోహన్ రావు, డాక్టర్ ఎన్.వెంకటరమ ణారా వు, పి.అరుణశ్రీ, కె.స్వరూప, బి.శివకుమారి, సిహెచ్.రాజాశ్రీనివాస్, ఎ.దశరథ్, కె.హను మంతరావు, కె.రాజు, జానకీ సురేఖ, ముచ్చ కుర్తి పద్మ, భక్త బృందం సభ్యుడు జి.గజానంద్, మణి, రామ్మూర్తి, ఆలయం సిబ్బంది రాజు, రాజన్ పాల్గొన్నారు.

## 'రాళ్ళూ చిగురిస్తాయి' కవిత్వం ఆవిష్కరణ

చిక్కడపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్, త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో పొత్తూరి సుబ్బారావు రచించిన 12వ పుస్తకం 'రాళ్ళూ చిగురిస్తాయి' కవిత్వం ఆవిష్కరణ, గండూరి శివరామమూర్తికి అంకితోత్సవ సభ నేటినిజం పత్రిక ఎడిటర్ బైస దేవదాసు అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి హాజరైన గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ వై.రామకృష్ణారావు, సామాజిక సేవకురాలు కొసరాజు సామ్రాజ్యం, సాహితీకిరణం సలహాదారు పెద్దూరి వెంకటదాసు, జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ 'రాళ్ళూ చిగురిస్తాయి' కవితా సంకలనం తీసుకురావడం అభినందనీయం, పొత్తూరి సుబ్బారావు కవితా రచన ఎంతో గొప్పదన్నారు. ఏ కవి సమాజం ఉద్ధరణకు పురోగమిస్తారు ఆ కవికి ఉజ్వల భవిత ఉంటుందన్నారు.

## బిఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన ఎంఐఎం

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త : సతన్‌నగర్ నియోజవకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఎంఐఎం పార్టీ నాయకులు తమ మద్దతును తెలిపారు. ఆదివారం సతన్‌నగర్‌లో తలసాని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఎంఐఎం పార్టీ నాయకులు షౌకత్, జావీద్, షకూర్‌ల ఆధ్వర్యంలో అక్కడకు చేరుకొని తన మద్దతును ప్రకటించారు. అంనతరం వారు మంత్రితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక..** సనత్‌నగర్ డివిజన్‌లోని అశోక్‌కాలనీ, డిఎస్ఎం కాలనీలకు చెందిన సుమారు 150మంది యువకులు కాంగ్రెస్, ఇతర పార్టీల నుండి ఆదివారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. అశోకకాలనీ మతీన్, జాకీర్‌ల నాయకత్వంలో 50మంది అబ్రార్, రాజుల ఆధ్వర్యంలో డిఎస్ఎం కాలనీలో డివిజన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ఖలీల్, యూత్ అధ్యక్షుడు జమీర్‌ల ఆధ్వర్యంలో 100మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులుగా బి.వెంకటేశ్వర్లు

మూసాపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులుగా బి. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న ఆదివారం నియామక పత్రాన్ని బి. వెంకటేశ్వర్లుకు అందజేశారు. సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమనేత అని తెలంగాణ వెంకన్న పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల హక్కులు అకాంక్షలు సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా వెంటేశ్వర్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులుగా నియమించిన సమితి రాష్ట్ర అధ్యక్షులు రూబీ స్టీవెన్‌సన్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్నలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అపార్టుమెంటు వాసులతో ఎమ్మెల్యే సమావేశం



బర్కత్‌పురలో ఇంపీరియల్ క్యాప్సిన్ అపార్టుమెంట్ల వాసులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త : కాచిగూడ డివిజన్‌లోని పలు అపార్టుమెంట్లలో అంబర్‌పేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆదివారం డివిజన్ పరిధిలోని బర్కత్‌పురలోని ఇంపీరియ ల్ క్యాప్సిన్ అపార్టుమెంట్లవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. తనకు మరో సారి అవకాశం కల్పిస్తే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## గోదాంను కూల్చివేసిన వ్యక్తులపై కేసు నమోదు



కంటోన్మెంట్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: స్థల యజమాని కిరాయి దారుని మధ్య జరుగుతున్న వివాదంతో హై కోర్టులో కేసు పెండింగ్ ఉండగా ఓ వ్యక్తి ఓ గోదామ్‌ను జేసిబి సహాయంతో కూల్చివేసి అందులో ఉన్న కూలర్లను ఎత్తుకెళ్లిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ తిమ్మప్ప తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ మారేడ్‌పల్లి రోడ్డు నెం 6, ఇంటి నెం 10-2-291 బై 292 నెంబర్ గల ఓ ఇంట్లో గత కొన్ని సంవత్సరాల నుంచి జైన్ మార్కెటింగ్ పేరుతో కూలర్లు, ఫ్రిజ్జుల గోదామ్‌ను కె.విజయ్‌రాజు సోనీ అనే వ్యక్తి గత 25 సంవత ్సరాల నుంచి అద్దెకు తీసుకొని వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. స్థల యజమాని సతీష్ కుమార్ ఆదివారం దాదాపు 25 మంది మహిళా కూలీల సహాయంతో గోదామ్‌ను జేసిబి సహాయంతో కూల్చివేసి అందులో ఉన్న కూలర్లను ఎత్తుకెళ్ళారు. విజయరాజ్ సోనీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థల యజమాని సతీష్, సుజయ్, కూలీలపై కేసు నమోదు చేసినట్లు సిఐ తిమ్మప్ప తెలిపారు.

## ఇబ్రాహీంబాగ్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు



నార్సింగి, అక్టోబర్ 22 ప్రభాతవార్త: ఉప్పాలగూడలోని ఇబ్రాహీంబాగ్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆదివారం ఘనంగా దుర్గాష్టమి వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో విద్యుత్ ఉద్యోగులతో పాటు విద్యుత్ సైబర్ సిటీ సర్కిల్ ఎస్.ఈ వెంకన్న, ఉద్యోగుల1104 సంఘం రీజినల్ అడిషనల్ సెక్రటరీ ఎం.భాస్కర్ రెడ్డి, ఇబ్రాహీంబాగ్ డివిజన్ అధ్యక్షులు రత్నం, సబ్ ఇంజనీర్ చెన్నారెడ్డి, సెక్రటరీ పరబ్రహ్మామూర్తి, శంకర్ నాయక్, మీటర్ రీడర్లు మణికంఠరెడ్డి, ప్రణయ్, సాయి కుమార్, శ్రవణ్,శివ తదితరులు పాల్గొన్నారు.

## బిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అంతారం నరేష్‌కుమార్



ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని అందుకుంటున్న అంతారం నరేష్ కుమార్

నార్సింగి, అక్టోబర్ 22 ప్రభాతవార్త: రాజేంద్రనగర్ నియోజకవర్గం బిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అంతారం నరేష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపుత్రాన్ని జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నియామకపు పత్రాన్ని అందజేశారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి, దూలపల్లి పరిధిలో అశోకా అలా మాన్షన్ గేటెడ్ కమ్యూనిటీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా పటిష్ట బందోబస్తు

**900 మంది కేంద్ర బలగాల మొహరింపు**

**ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ**

**రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్**



నేరెడ్‌మెట్, అక్టోబరు 22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం లో జరగనున్న ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్ పేర్కొన్నారు. ఆదివారం నేరెడ్‌మెట్ వాయుపురిలోని రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల సందర్భంగా ఏడు కంపెనీలకు చెందిన కేంద్ర సాయుధ బలగాలను రంగం లోకి దింపినట్లు తెలిపారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్‌లో కమీషనరేట్ సిబ్బందితో కలసి నియోజకవర్గాల్లో ఫ్లాగ్‌మార్చ్, కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామ న్నారు. శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కల్గకుండా, పాత నేరస్థులను ముందస్తుగా బైండోవర్ చేస్తున్నామన్నారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో అవసరమైన చోట చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ నగదు, అనవసర సమావేశాలను అడ్డుకునేందుకు తనిఖీలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. సరైన పత్రాలు లేని నగ దు, ద్విచక్ర వాహనాలు తదితర వస్తువులను సీజ్ చేస్తామన్నారు. ప్రజలు సైతం పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దేవాదాయశాఖ కమీషనర్ దంపతులు
అమ్మవారి పూజల్లో పాల్గొన్న నాంపల్లి బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్





మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు





అన్నదానం చేస్తున్న జిజివైఎఫ్ చైర్మన్ గడ్డంశ్రీనివాస్‌యాదవ్,
వివేకానంద్‌నగర్‌లోని దేవినవరాత్రి పూజల్లో పాల్గొన్న జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్

## దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**బేగంపేట..** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదివారం ఉజ్జయినీ మహాకాళీ ఆలయాన్ని దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్ దంపతులు అమ్మ వారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయాల ప్రకారం కమీషనర్ దంపతులుకు స్వాగతం పలికి వారితో పూజలు నిర్వహింపజేసారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల పూలతో మరింత శోభాయమానంగా తీర్చిదిద్దారు.ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకున్నారు.

**చండీహోమంలో భారీగా తరలి వచ్చిన మహిళలు.**

**బేగంపేట..** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శ్రీదుర్గాదేవి అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఆదివారం రోజు కావడం. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా కావడంతో భక్తులు ఉదయం నుంచే అమ్మ వారిని దర్శించుకునేందుకు భారీగా తరలి వచ్చారు.దీంతో ఆలయంలో రద్దీ ఏర్పడింది.ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు వేణుమాధవ శర్మ ఆధ్వర్యంలో రామతీర్ధ శర్మ లోక కళ్యాణం కోసం చండీ హోమం నిర్వహించారు.

**ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి : కొంతం దీపిక**

**కంటోన్మెంట్..** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో్ల ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంతోష్ యాదవ్, ధర్మకర్తలు నర్సింహ్మా, వేణుచారి, ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ, బిజెపి నాయకులు కొంతం నరేశ్ పాల్గొన్నారు.

**బోయిన్‌పల్లిలో అన్నదానం ప్రారంభించిన జంపనప్రతాప్**

**కంటోన్మెంట్..** దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని 1వ వార్డు బోయిన్‌పల్లి,పెన ్షన్‌లైన్ ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మున్సిపాల్టీ మాజీ చైర్మన్ జీవకన్‌లు పాల్గొన్నారు.

**దుర్గా మండపాలను సందర్శించిన లాస్య..** దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని కంటోన్మెంట్ 1వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్టించిన మండపాలను బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డిలతో కలిసి దుర్గామాతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**పూజల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్**

**నిజాంపేట్..** నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 13వ డివిజన్ నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం, దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పోరేటర్లు సురేష్‌రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నారు. అనంతరం దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్‌రెడ్డి, దశరథ్, స్థానిక నాయకులు, దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు పాల్గొన్నారు.

**అఫ్జల్‌గంజ్..** దేవిశరన్ననవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మెహిదీపట్నం డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో నెలకొల్పిన మండపంలో అమ్మవారికి నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పదీప్‌అగర్వాల్,లక్ష్మీనారాయణ,నరేందర్ బిల్లం, అసోసియేషన్ ప్రతినిధులుపాల్గొన్నారు.

**అఫ్జల్‌గంజ్..** దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోషామహల్ నియోజకవర్గంలోని పలు అమ్మవారి మండపాలల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమలకు గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు.రిసాల అబ్దులా బజార్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని అన్నదానం చేశారు.కార్పోరేటర్ గొంటి శంకర్‌యాదవ్,మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్ ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో రిసాల యూత్ అసోసియేషన్ ప్రతినిధులు గోపి యాదవ్, పి.నరేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న గాంధీ



రామలింగేశ్వర దేవస్థానంలో అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

**యూసుఫ్‌గూడ..** అమ్మవారి ఆసీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని జనసేన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం వివేకానంద్‌నగర్ కాలనీలోని 210 బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీనవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీప్రసాద్‌గౌడ్, లక్ష్మీనారాయణ, సునీంద్రబాబు, రామూరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**

**కెపిహెచ్‌బి కాలనీ..** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఫేస్2, జన్మభూమి కాలనీ, ఎల్లమ్మబండలో జరిగిన దసరా పర్వదినం సందర్భంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజా కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, చంద్రశేఖర్‌ప్రసాద్, కాశినాథ్‌యాదవ్, కృష్ణరావు, కిషన్, పోశెట్టిగౌడ్, భాస్కర్‌రెడ్డి, మధు, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు : ప్రభుత్వవిప్ గాంధీ**

శేరిలింగంపల్లి నియోజవకర్ ్గలకు కార్పోరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు, ఆత్మీయులకు ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**రామలింగేశ్వర దేవస్థానంలో చండీహోమం**

**బేగంపేట..** బేగంపేట ప్రకాశం నగర్ శ్రీరామలింగేశ్వర దేవస్థానం ఆవరణలోని శ్రీభూలక్ష్మీదేవీ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఆదివారం దుర్గాష్టమిని పురస్కరించుకొని ఆలయంలో లోక కళ్యాణం కోసం చండీ హోమాన్ని నిర్వహించారు.ఈ హోమం కార్యక్రమాన్ని దేవాదాయ దర్మాదాయ శాఖ ఆగమ సలహాదారు డా.మహంతయ్య ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు మఠం సదాశివుడు తదితరులు చండీ హోమాన్ని నిర్వహించారు. స్థానిక మహిళలు నిర్మల, సరోజ భక్తులకు సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో ఇంకా భాను ప్రసాద్,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల ఉద్యమాల నేపథ్య ఆత్మకథనాత్మక కావ్యం జూలూరుపథం : వక్తలు

రవీంద్రభారతి, అక్టోబరు 22 ప్రభాతవార్త : బలమైన ప్రాంతీయ అస్తిత్వభావాల వెల్లువలా, ప్రగతిశీల ఉద్యమాల నేపథ్యంలో సాగిన ఆత్మకథనాత్మక కావ్యం జూలూరుపథం దీర్ఘకవితల, కావ్యాల చరిత్రలో, తెలుగు సాహిత్యంలో అత్యున్నత ప్రమాణాలతో చిరస్థాయిగా నిలుస్తుందని, తెలుగు సాహిత్యంలో ఇప్పటివరకు వచ్చిన దీర్ఘకావ్యాల్లో అతిపెద్ద కావ్యమని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సభాధ్యక్షతన రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆదివారం ఉదయం జరిగిన తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ దీర్ఘకవిత జూలూరుపథం ఆవిష్కరణోత్సవ సభకు ప్రముఖులు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి, సీనియర్ పాత్రికేయుడు కె.శ్రీనివాస్‌లు విచ్చేసి జూలూరుపథం పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. అధ్యక్షోపన్యాసంలో అల్లం నారాయణ దశాబ్దాల కల్లోల నుండి తెలంగాణ రాష్ట్రం సాకారమైన వరకు కొనసాగిన నేపథ్యంలో ఈ దీర్ఘకావ్యం సాగిందని, ఇది వేదన, సంక్షోభం, సంఘర్షణ, ఆక్రోశ చైతన్యాల సమ్మేళమని, తెలుగురాష్ట్రాల్లో దీర్ఘకవితలకు రోల్‌మోడల్‌గా నిలుస్తుందని అభివర్ణించారు.


బిజెపిలో చేరుతున్న కురమ సంఘం నాయకులు

## సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు

**మిరుదొడ్డి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా బిజెపి అధిష్టానంతొలి జాబితాలో దుబ్బాక సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు పేరును ఖరారు చేయడంతో మండల కేంద్రంలో అ పార్టీ మండల అధ్యక్షులు దేవరాజు అధ్వర్యంలో టపాసులు పేల్చి సంబ రాలు జరుపుకున్నారు. రఘునందన్‌రావుకు పేరును ఖరారు చేయడంతో పార్టీశ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మరోమారు రఘునందన్‌రావును గెలి పించుకోవడానికి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని దేవరాజు పిలుపుని చ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, రవి, కొమురయ్య, కనకరాజు, నారాయణరెడ్డి, రమేష్, రజనీకాంత్, లింగం, రాజు, రాములు, గోపి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

**బిజెపిలో చేరిన ధర్మారం కురుమ సంఘం నాయకులు**

మండల పరిధిలోని దర్మారం గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు అదివారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోచేరిన 30 మందికి కురుమ సంఘం నాయకులకు అయన కాషాయపు కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.

## బిజెపికి రాం రాం.. బిఆర్ఎస్‌లో చేరిక


బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరుతున్న కార్యకర్తలు

**మిరుదొడ్డి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అందె గ్రామానికి చెందిన 50 మంది బిజెపి కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి అదివారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి నుంచి బిఆర్ఎస్ లో చేరిన కార్యకర్తలకు మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.

**అమ్మవారిని దర్శించుకున్న ఎంపి**

మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయన వెంట ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

## బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు


బీజెపి నుండి కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

**పటాన్‌చెరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బీజెపి ఉపాధ్యక్షుడు సుధాకర్, వావిలాల గ్రామ అధ్యక్షుడు రఘురామ్, నాయకులు కే వీరేష్, సీహెచ్ వెంకటేష్, టి శ్రీనివాస్, పి లక్ష్మణ్ ముదిరాజ్‌లు బిజెపి పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పార్టీ ఖండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలువబోతుందని, మహిపాల్‌రెడ్డి ఆహంకారాన్ని ప్రజలు తమ ఓటుతో బుద్ది చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, వార్డు మెంబర్లు కరుణాకర్, సాయి, శ్రీనివాస్, నాయకులు వెంకటేష్, యాదగిరి, రమేష్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గూడెంకే మా మద్దతు


ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో అక్కన్ వంశస్థులు

**పటాన్‌చెరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** పరమత సహనానికి పెద్ద పీట వేస్తూ, మైనార్టీల సంక్షేమానికి పాటుపడుతున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి పటాన్‌చెరు పట్టణానికి చెందిన అక్కన్ వంశస్థులు ఏకగ్రీవంగా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆదివారం పటాన్‌చెరులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఘనంగా సన్మానిం చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమతో పాటు తమ బంధువులు, స్నేహితులు శ్రేయోబిలాషులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు పట్టణ అధ్యక్షులు అఫ్జల్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు న్యాయం

**చిన్నకోడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అదివారం అయన చిన్నకోడూరులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకరావడానికి గ్రామ గ్రామాన కార్యకర్తలు సైనికుల్లా పని చేయాల న్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించి అరు గ్యారెంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు.

## సీట్లు ఇవ్వనోళ్లు ఓట్లు అడగవద్దు

**బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్**

**హుస్నాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** బిసి మహిళలకు జనాభా ప్రకారం టికెట్లు ఇవ్వని పార్టీలకు బిసిల ఓట్లు అడిగే హక్కులేదని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఇదివరకే సీట్లు ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు బిసి మహిళలకు తీరని అన్యాయం చేస్తున్నాయని మండి పడ్డారు. బిఆర్ఎస్ ప్రకటించిన టికెట్లలో రాష్ట్రంలో 60శాతం ఉన్న బిసి లకు 23 స్థానాలే కేటాయించడం సబబుకాదని ఇదే సూత్రాన్ని ఇతర పార్టీలు పాటించాలని చూస్తున్నాయని జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరగాలని లేకుంటే బిసిలు, బిసి మహిళల ఓట్లు అడగవద్దన్నారు. సీట్లు ఇవ్వని పార్టీలకు బిసిలెవరు ఓట్లు వేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పచిమట్ల రవిందర్‌గౌడ్

# ప్రకృతిని ప్రేమించి పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఎండ కాలంలో వానకాలంగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా ఆది వారం జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు మినీ ట్యాంక్ బండ్‌పై బతుకమ్మ సంబరాలలో ఆయన పాల్గొని మాట్లా డారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. సమైక్య రాష్ట్రంలో బతుకమ్మ పండగను అనాటిపాలకులు పట్టించుకోలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే బతుకమ్మ పండుగను అధికార పండుగ గుర్తించడం జరి గిందన్నారు. సమైక్యపాలనలో చెరువులు, కుంటలు ఎండి పోయి దర్శనమిచ్చాయని నేడు అదే సిఎం కెసిఆర్ పాలన లో చెరువులు, కుంటలు నిండుకుండ్ల నిండి ఉన్నాయ న్నారు. మహిళల కోసం సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని మహిళలు ఎంతో సంతోషం గా ఉన్నారని తెలిపారు. ప్రప ంచ వ్యాప్తంగా తెలంగాణ మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటు న్నారని తెలిపారు. ప్రకృతిని ప్రేమించి పూలను పూజించే గొప్ప సం స్కృతి పండుగ బతుకమ్మ పండగ అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ పండగను మహిళలు అనందోత్సాహల మధ్య జపుకున్నారని తెలిపారు. నేడు తెలంగాణలో కాలంతో పని లేకుండ రెండు పంటలు పండుతున్నాయన్నారు.

**ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**

విజయ దశమి(దసరా) పర్వదినం సందర్భంగా మంత్రి హరీష్‌రావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అన్నింటా శుభం చేకూరాలని.. తెలంగాణ ప్రజల జీవితంలో దసరా ను మించిన పండుగ లేదన్నారు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితోపాటు అత్మీయత ఉంటుం


మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

దన్నారు. పర్వదినాన్ని ప్రజలందరూ సుఖ:సంతోషాలతో అనందోత్సాహల మధ్య జరుపుకోవాలని అకాంక్షించారు. చెడు మీద మంచి విజయం సాధించే రోజు విజయ దశమి అని పాలపిట్టనుచూస్తే శుభం కలిగినట్టే తెలంగాణ ప్రజలకు శుభం కలగాలని సీఎం కెసిఆర్ నేతృత్వంలో అత్యంత వేగంగా పురోగతి సాధించిందని తెలిపారు. అమ్మవారి అశీస్సులు, ప్రజల దీవెన ఎల్లప్పుడు ఉండా లని దసరా పండుగ జిల్లాలో ప్రజలకు మరిన్ని విజయాలు అందించాలని కోరారు.

**ఊరూరా సద్దుల బతుకమ్మ సంబరాలు**

**గజ్వేల్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని గజ్వేల్, ప్రజ్ఞాపూర్, ముట్రాజ్‌పల్లి, సంగుపల్లి, సంగాపూర్, క్యాసా రం, రాజిరెడ్డిపల్లితో పాటు ఆర్అండ్ఆర్ కాలనీల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళి వివిధ రకాల పూలను తీసుకొచ్చి అందంగా పేర్చి బతుకమ్మలను ప్రధానకూడళ్లలో పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. బతుకమ్మ వేడుకల్లో మహిళల తో పాటు చిన్నారులు ఆనందంగా పాల్గొన్నారు. గజ్వేల్ లో మహిళలు పాండవుల చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేయగా ఆయా గ్రామాల ప్రజలు గ్రామ ఊర చెరువుల్లో నిమజ్జనం చేశారు. మున్సిపల్ పరిధిలోని చెరువుల వద్ద పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**మర్కుక్‌లో...**

**మర్కుక్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త):**

బతుకమ్మ పండుగ సందర్భంగా మర్కుక్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు ఘనం గా నిర్వహించారు. ప్రతి గ్రామ చెరువుల వద్ద సర్పంచ్‌ల ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళలు పలు రకాల పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామ ప్రధాన కూడళ్ళలో బతుకమ్మ ఆటలు ఆడి చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం ఒకరికొకరు పసుపు కుంకుమలు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

**గంగమ్మ ఒడికి గౌరమ్మ..**

**కొల్చారం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

మండలంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారం లోని శివాలయం, వీరభద్రస్వామి ఆలయం, మంచినీళ్ల గైన్ల, అవుతలి కోట్లలో బతుకమ్మలను ఒకదగ్గరికి చేర్చి మహిళలు బతుకమ్మ ఆడారు. అనంతరం గ్రామ శివారు లోని కోతులచెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కొల్చారంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో ఎస్ఐ మహమ్మద్‌గౌస్ పాల్గొన్నారు. అలాగే కిష్టాపూర్, రాం పూర్, వెంకటాపూర్, పోతంశెట్టిపల్లి, అప్పాజిపల్లి, నాయని జలాల్‌పూర్, కొంగోడ్, పోతిరెడ్డిపల్లి, వరి గుంతం, మాందాపూర్, కోనాపూర్, పైతర, ఎనగండ్ల, తుక్కాపూర్, చిన్నఘనపూర్, సంగాయిపేట, దుంపల కుంట్ల, చిన్నగనపూర్, సంగాయిపేట తదితర గ్రామాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బతు కమ్మల నిమజ్జనానికి ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయ తీల పాలకవర్గాల ఆధ్వర్యంలో డీజే సౌండ్‌లు, లైటింగ్ తదితర అన్నిరకాల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహాలయ బతుకమ్మ పండుగ సంబరాల్లో జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, సర్పంచులు కరెంటు ఉమా రాజాగౌడ్, బండి సుజాతరమేష్, పాశం మానస శ్రీని వాస్‌రెడ్డి, వీరారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్, గడ్డ మీది నాగరాణి నర్సింలు, నెల్లి కిష్టయ్య, కర్రె లచ్చయ్య, రాంరెడ్డి, తిరణగారి గోదావరి వెంకటరాములు, చలం ఝాన్సీ యాదగిరి, ఇందిరా సందీప్, కన్నారం రమేష్, వెల్మకన్నె సంతోష ఎల్లేశం, సువర్ణ రమేష్, ఉమ శ్రీహరి, ఎంపీటీసీలు పాల్వంచ అరుణ కృష్ణాగౌడ్, గోకని మాధవి రాజాగౌడ్, మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు పాల్గొ న్నారు.

## అపూర్వ సమ్మేళనం

**చౌడపూర్ అక్టోబర్22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల చౌడపూర్‌కు చెందిన 2003-04 పదవ తరగ తి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత అట్టహాసంగా జరిగింది. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు పాఠాలు బోధించిన గురువులు ఒకే వేదికపై అపూర్వ సమ్మేళనంలో ఏకమై ఆనాటి పాఠశాల విద్యా జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో జబర్దస్త్ నటులు, సద్దాం, భాస్కర్, సందీప్ కామెడి స్కి ట్లను ప్రదర్శించారు. సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకా రిణి సింధు నాట్యంతో అలరించింది. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు విద్యార్థులు, రాజేష్, కరుణాకర్, అశోక్, శ్రీనివాస్, ఇస్మాయిల్, గని, నరేందర్, భీమాజీ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ మ్యానిఫెస్టో

**-ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ రమేష్‌గౌడ్**

**నందిగామ అక్టోబర్22, ప్రభాతవార్త :** త్వరలో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం సిఎం కెసిఆర్ విడుదల చేసిన ఎన్నికల మే నిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని రంగా పూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం నంది గామ గ్రామ మండలం రంగాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లా డుతూ... ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మేనిఫేస్టోతో కాంగ్రెస్, బిజెపి నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమ మే ధ్యేయంగా బడుగు, బలహీన వర్గాలకు మేలు చేకూర్చేలా బీఆర్ ఎస్ మేనిఫేస్టో ఉండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నా రన్నా రు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ తోట మహేందర్, గోవు రవికుమార్, హన్మంత్ రావు, కల్వ కోలు శేఖర్‌గౌడ్, తోట భాస్కర్, శ్రీనివాస్, రామచెంద్రి, జింకల శ్రీని వాస్, ఆవులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్‌కు నాది భరోసా

**లంబాడీలకు హామీ ఇచ్చిన వీర్లపల్లి శంకర్**

**నందిగామ అక్టోబర్22, ప్రభాతవార్త :** మీ భవిష్యత్తు నాది భరోసా అంటూ తాటిగడ్డ తండా ప్రజలకు షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నందిగామ మండలం తాటిగడ్డ తండాలో పర్యటించి ఓటర్లతో ముచ్చ టించి గిరిజనుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తాటిగడ్డ తండాకు చెందిన అంగ విక లాంగురాలు సోని ఇంటికి వెళ్లి ఆమె బాగోగులు అడిగి తెలుసుకున్నారు. తాను గెలువగానే మొట్టమొ దటి పనిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాంది పలుకుతానని ప్రతి ఒక్కరూ తనన భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. వీర్లపల్లి వెంట కాంగ్రెస్ నాయకులు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్, తౌర్యా, పాత్లవత్ శ్రీను నాయక్, రూప్‌సింగ్, వినోద్, కె.బద్రు, జే.ధర్మా, ఆర్ సోమ్లా, జె.రాంజీ, ముకేష్, తదితరులు ఉన్నారు.

## ముగిసిన అంజయ్యయాదవ్ క్రికెట్ టోర్నమెంట్

**షాద్‌నగర్, అక్టోంబర్ 22, (ప్రభాతవార్త) :** గత 20 రోజులుగా షాద్‌నగర్ పట్టణంలోని మినీ స్టేడియంలో కొనసాగుతున్న అంజయ్యయాదవ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. అదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో కొందుర్గు, చించోడ్ టీంలు తలపడగా కొందుర్గు జట్టు విజయం సాధించింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తనయుడు, యువ నాయకుడు మురళీ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు, రన్నర్‌గా నిలిచిన జట్టులకు ప్రోత్స హబహుమతులు అందజేశారు. అదేవిధంగా గెలుపొం దిన జట్టుకు రూ.50వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు 30వేల రూపాయల నగదు బహుమతులను సహితం అందజేశారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ విశ్వం, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నటరాజ్, కౌన్సిలర్ జూపల్లి శంకర్, నందిగామ శ్రీను, రాజేష్ పటేల్, వగ్గు కిషోర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**బొంరాస్‌పేట్, అక్టోబర్22, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరు పతిరెడ్డి సమక్షంలో బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్, బూరన్‌పూర్, మదన్‌పల్లి తాండ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, పార్టీ నాయకులు తెలిపారు. బూర న్‌పూర్, మదన్‌పల్లి తాండకు చెందిన 50మంది బిఅర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాందార్‌పూర్ గ్రామానికి చెందిన 50 మంది కార్యకర్తలకు కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగింద న్నారు. కార్యక్రమంలో మల్లికార్జున్, రాంరెడ్డి, రాఘవేందర్ పాల్గొన్నారు.

## అమ్మ చల్లని చూపు అందరిపై ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్**

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 22, (ప్రభాతవార్త):** అమ్మలనుగన్న అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం రాత్రి జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి, లచ్చంపేట గ్రామా ల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అమ్మవారు ప్రజలను చల్లగ చూసి వారి కోరికలను తీర్చాలని వేడుకున్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకు న్నారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగ పండాలని కోరుకు న్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉంటేనే గ్రామాలు సుభిక్షంగా ఉం టాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేం ద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, ఎంపిటీసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసి రజిత వెంకటయ్య, సర్పంచ్‌లు రాపోల్ బాల్‌రాజు, గోపాల్, యాదయ్య, నాయకులు నర్సింహులు, సలీమ్, గోబ్రియనాయక్, మల్లయ్య, హసన్, సురేందర్, భాస్కర్, చంద్రబాబగౌడ్, ధామోదర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**మర్పల్లి అక్టోబర్ 22ప్రభాతవార్త :** పంచలింగాల్‌కి చెందిన సోమారపు మొగులమ్మ (32(అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందగా ఈవిషయా న్ని తెలుసుకున్న యస్.కే ఆర్ ట్రస్టు ఛైర్మన్ జిల్లాగ్రంథాలయా మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, అంత్య క్రియలనిమిత్తం వారి కుటుంబానికి5 వేల రూపాయలు ఆర్థికసహాయం అంద జేశారు. అలాగే గణాపూర్ గ్రామా నికి చెందిన జాని మొల్లయ్య (82) ఆదివారం మృతిచెందగా వారి కుటుంబానికి5వేల రూపాయల ఆర్థికసహాయం చేయగా పట్లూర్ ఎంపిటిసి స్వప్నసురేష్ 5 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. పంచలింగాల్ ఉపస ర్పంచ్ చంద్రశేఖర్, మొగులయ్య, మల్లేశ్, సంగయ్య, సాయిలు, ఘనాపూర్, నాయకులు సురేశ్‌కుమార్, సురేశ్ మృతులకుటుంబాన్ని పరామార్శించి ఆర్థిక షహాయాన్ని అందజేశారు.

## మేడ్చల్ డిసిసి కార్యదర్శిగా ఆంజనేయులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ఉల్లి అంజనేయులు నియమితులయ్యారు. ఈమే రకు టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆయన నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ పట్టణా నికి చెందిన అంజనేయులు కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తుండటంతో ఆయనకు జిల్లా కమిటీలో స్థానం కల్పించినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణ అధ్యక్షులుగా పని చేసిన అంజనే యులు అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ తనను జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా, మున్సిపల్ నాయకులతో కలిసి సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ప్రతి తండాకు, ప్రతి పల్లెకు అండగా కాంగ్రెస్ జెండా

**కొత్తూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** గిరిజన రిజర్వేషన్‌తో పాటు అటవీ హక్కుల కల్పన, తండాల్లో మౌలిక వసతుల కల్పన తదితర గిరిజన అభి వృద్ధి, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ హయంలోనే జరిగాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీ టీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూర్ ఎంపీటీసీ ఇందూరి సత్యమ్మ తన తనయుడు శ్రీనివాస్ తన అనుచరులతో కలిసి ఆదివారం వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాసుందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నీతో పాటు కొత్తూర్ తండాలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజలను అన్ని విధాల మోసం చేసిందని, ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని పాటించకపోవడంతో విద్యా ఉద్యోగ రంగాల్లో వారికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మండల పార్టీ అధ్యక్షుడు గొంగోళ్ల హరినాథ్‌రెడ్డి, కొత్తూర్ మాజీ సర్పంచ్‌లు జె.సుదర్శన్‌గౌడ్, జగన్, క్రాంతిరెడ్డి, నందిగామ ఎంపీటీసీలు కృష ్ణ, కుమారస్వామిగౌడ్, దేపల్లి శంకరయ్య గౌడ్, శ్రీనివాస్, గోవింద్‌నాయక్, అంజినా యక్, తండావాసులు తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**మర్కుక్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా నూతన దుస్తులను ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరి సరాల పరిశుభ్రత పారిశుధ్య కార్మికులతోనే సాధ్యమవుతుందని తెలిపారు. బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా వారికి దుస్తులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింలు, సుధాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత

**మర్కుక్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రాజు మృతిచెందగా విషయం తెలుసుకున్న రైతుబంధు మండల కో-ఆర్డినే టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం మృతుని కుటుంబానికి 75 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేద కుటుంబాలకు నావంతు సహయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఆయనతో పాటు ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, నాయకులు ఆకుల అనిల్, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## బస్‌లో సొమ్ములు మరచిన యువతి

**-భద్రపరచి బాధిత మహిళకు అప్పగించిన ఆర్టీసి సిబ్బంది**


బంగారంతో పాటు నగదును అందచేస్తున్న ఆర్టీసీ సిబ్బంది సిబ్బంది

**హుస్నాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** పండుగమోజు అందునా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా అందరూ ఒక చోట చేరి ఘనంగా జరుపుకునే పండుగకు వస్తున్న యువతి ఆ పండుగ మోజులో పడి అక్షలాది రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలతో పాటు నగదును కూడా తాను ప్రయాణించిన బస్‌లోనే వదిలేసి వెళ్ళిన యువతి సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుండి హుస్నాబాద్‌కు బస్‌నెం టిఎస్ 36 టి 7207అనే ఎక్స్‌ప్రెస్ బస్ డ్రైవర్ సాధిక్ మరియు కండక్టర్ కోనేటి లత విధులు నిర్వహిస్తున్న బస్‌లో సిద్దిపేటలో ఒక మహిళ హుస్నాబాద్‌కు వచ్చేందుకు ఎక్కింది. అయితే బస్ హుస్నాబాద్‌కు చేరుకోగానే సదరు మహిళ బస్‌లో తన చేతిబ్యాగ్‌ను మరిచిపోయి వెళ్ళింది. అనంతరం బస్‌ను డిపోకు తీసుకువెళ్ళిన అనంతరం సెక్యూరిటీలో ఆర్టీసి ఉద్యోగులు జాగ్రత్తగా మహిళ మరిచిపోయిన బ్యాగ్‌ను అధికారులకు అప్పగించారు. ఈ విషయంపై ఆర్టీసి డిఎం సిహెచ్ వెంకటేశ్వర్లు తమ సిబ్బదికి చెప్పి మహిళ చేతిబ్యాగులో ఏం ఉన్నాయో గమనించి అందులో సదరు మహిళకు సంబంధించిన ఆధారాలను గమనించి తెలియచేయాలని సూచించగా ఆర్టీసి అధికారులు మహళ చేతిబ్యాగులోని ఆరుతులాల బంగారు ఆభరణాలతో పాటు ఒక బ్రాస్లెట్, 10తులాల వెండి అభరణాలున్నట్లు గమనించడంతో పాటు అందులోని 50వేల రూపాయల నగదును సైతం బ్యాగ్‌లో లభించిన ఆధార్‌కార్డు సమాచారంతో మహిళకు సమాచారం అందించి ఆదివారం నాడు హుస్నాబాద్ బస్‌డిపోలో బాధితమహిళకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ, ఏడిసి, సెక్యూరిటీసిబ్బంది తదితరులున్నారు. ఈ సంఘటనపై పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్టీసి సిబ్బందిని అభినందించారు.

## సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యం

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

**పెద్దేముల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** సుస్థిర పాలన అందిం చడం కాంగ్రెస్‌కే సాధ్యమని సీనియర్ నాయకులు ఎస్.నారాయన్‌రెడ్డి, జితేందర్ రెడ్డి, పి.మధుసూధన్‌రెడ్డి, యువనాయకులు బుయ్యని అభిలాష్‌రెడ్డి, రుద్రా రం మహిపాల్‌రెడ్డి, టీపీసీసీ మైనా ర్టీ కన్వీనర్ యండి రియాజ్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లితాండా, గాజిపూర్, బుద్దారం, తింసాన్‌పల్లి, గోపాల్‌పూర్ గ్రామాలలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలతో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు పథకాలలో మహలక్ష్మి ద్వారా మహిళకు రూ.2500, వంట గ్యాస్ ధర రూ.500, గృహజ్యోతి ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంటు ఉచితం, రైతు బంధు ఎకరాకు రూ.15 వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు, యువవికాసం తదితర పథకాలతో రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్య మేనని అన్నారు. హమీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయంలో ప్రతిఒక్కరు బాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు నసీర్, బీసీ సెల్ అధ్యక్షులు బుద్దారం వెంకట య్య, శ్రీనివాస్‌రెడ్డి, జోగు సాయప్ప, బంటు భీమయ్య, యువనాయకులు శరత్ తేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**కొల్చారం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని, అమ్మవారి కృప కటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉం డాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కొల్చారం మండలం లో ఆమె పర్యటించారు. కొల్చారంతో పాటు పోతం శెట్టిపల్లి గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ష్టించిన దుర్గామాతలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి తోపాటు జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, నాయకులు సూరెగారి నరేందర్‌రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సునీతాలక్ష్మారెడ్డి మాట్లా డుతూ దుర్గమ్మ కృప కటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో సుభిక్షంగా పండాలన్నారు. చెడుపై సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి అని, దసరా పండుగను జిల్లా ప్రజలు కుటుంబ సభ్యు లతో సంతోషంగా, ఆనందోత్సాహల మధ్య జరుపు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్త, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, సర్పంచులు ఉమ రాజాగౌడ్, గడ్డమీది నాగరాణి నర్సింలు, ఎంపీటీసీ పాల్వంచ అరుణ కృష్ణాగౌడ్, భాగ్యలక్ష్మీ సిద్దిరాములు, సూరెగారి నరేందర్‌రెడ్డి, చిట్యాల యాదయ్య, శంకర్, మురళీ పంతులు, లచ్చయ్య, వడ్ల ప్రభాకర్, ఉప సర్పంచి నింగోళ్ల చెన్నయ్య, జూలకంటి సంగమేశ్వర్, మనోహర్, మాజీ ఉప సర్పంచి చౌరిగారి చిన్న రాములు, చౌరిగారి భాస్కర్, రాజిరెడ్డి, నాగేందర్, మనోహర్, తమ్మలి సంతు, అనంతరాజు, కుమ్మరి నాగరాజు, పాంద్ర వెంకటేశం, శివకుమార్‌గౌడ్, రాజేందర్‌గౌడ్,


దుర్గామాతను దర్శించుకుంటున్న సునీతాలక్ష్మారెడ్డి

దేవన్నగారి శేఖర్, రాజాగౌడ్, గొల్ల కిష్టయ్య, చౌరిగారి సంతు, దుర్గాప్రసాద్‌గౌడ్, సిద్దిరాములు, పెద్దపురం అశోక్, రమేష్, సాయని సిద్దిరాములు, నర్సింలు, పాల్వంచ కృష్ణాగౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.





దామోదర రాజసింహా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కలుస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు

**టేక్మాల్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు, ఉద్యమకారుడు, క్రాంతిసేన సభ్యులు, ఎండి అరీఫ్ సిడబ్ల్యూసి సభ్యుడు, మాజీ మంత్రి దామోదర రాజసింహా సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల పరిధిలో కుసంగి వార్డు మెంబర్ నాగరత్నంగౌడ్, మాజీ మెంబర్ మొగులయ్య, కుసంగి గ్రామ బీఆర్ఎస్, బిజెపి నాయకులు బాలయ్య, శ్రీశైలం,యాదయ్య, ప్రవీణ్, రమేష్, రాజు, శ్రీధర్ రెడ్డి, మల్లేశం, ఆశయ్య, బుచ్చయ్యలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీలో అహం, ఆహకారం బాగా పెరిగిపోయాయని ఉద్యమకారులను, పట్టించుకోవడంలేదని జూనియర్లకు ప్రాధాన్యత ఇస్తూ సీనియర్లను పక్కన బెడుతున్నారన్నారు. ఓట్లురాగానే ఎనలేని ప్రేమ వలకబొస్తూ మెము ఉన్నం అంటూ నాట్లేట ముంచుతారని, నమ్మకాన్ని నిలబెట్టుకోలేదన్నారు. దీంతో మనస్థాపంచెంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో టేక్మాల్ కాంగ్రెస్ నాయకులు రమేష్, సంగమేశ్వర్‌గౌడ్, మన్‌కిషన్, విష్ణువర్ధన్, మజర రాజుగౌడ్ పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పూజలు



చౌటకూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో పూజలు నిర్వహిస్తున్న అధికారులు

**చౌటకూరు, అక్టోబరు 22,ప్రభాతవార్త:** దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం చౌటకూరులోని 33/11 విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, బ్రేక్ లైనింగ్ ఇన్స్‌పెక్టర్లు, హెల్పర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం దుర్గాష్టమి రోజున విద్యుత్ సబ్ స్టేషన్‌లో పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని సర్పంచ్ బీరమణి మొగులయ్య పేర్కొన్నారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న భక్తులు

**మనూర్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మ తల్లిని భక్తులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## దుర్గామాతను దర్శించుకున్న ప్రముఖులు

**రామచంద్రాపురం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులచే పూజలందుకుంటున్న దుర్గాభవాని అమ్మవారి సన్నిదిలో హోమ పూజ కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నాయి. కాలనీలో కొలువున్న అమ్మవారిని కాలనీ వాసులు తమ పిల్లాపాపలతో చేరుకుని దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ నిర్వహించారు. అమ్మవారిని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, అమీన్‌పూర్ కౌన్సిలర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ బాధ్యులు కార్తీకన, ఈశ్వర్, వంశీ, సతీష్, రాఘవేంద్ర రవి, సంజయ్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ



జంగరాయిలో బతుకమ్మ ఆడుతున్న సర్పంచి జ్యోతి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగ వేడుకలు ఊరూ..వాడా...ఉయ్యాల పాటలతో మార్మోగాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. ఈ సందర్భంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు బతుకమ్మలను ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో తరలివెళ్లి ప్రధానకూడళ్లవద్ద పాటలు పాడుతూ, ఆటలు ఆడారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను పేర్చిన మహిళలు చివరి రోజు సద్దుల బతుకమ్మను జరుపుకున్నారు. ఒక్కొక్క పువ్వేసి... చందమామా.. అంటూ బతుకమ్మ పాటలతో ఆడపడుచులు ఆడిపాడారు. అందంగా అలంకరించిన బతుకమ్మను పూజించిన మహిళలు చెరువుల్లో, కాలువల్లో వాటిని వదిలిపెట్టారు. కాగా గవ్వలపల్లిలో బతుకమ్మ వేడుకల్లో జడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**



అల్లాదుర్గంలో బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుతున్న మహిళలు

**అల్లాదుర్గం, అక్టోబరు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు మండలంలోని గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, కాయిదంపల్లి, చేవెళ్ల, అప్పాజీపల్లి, మాందాపూర్ తదితర గ్రామాలలో ఆదివారం సద్దుల(పెద్ద) బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో మహిళలు బతుకమ్మలు పేర్చి నైవేథ్యాలు వండి పెడతారు. మహిళలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ రకరకాల పాటలతో ఆడుతూ ఉంటే ప్రజలు ఈ ఆటలను తిలకిస్తూ ఆనందించారు. అనంతరం బతుకమ్మలను మహిళలు నెత్తిపై ఎత్తుకొని సద్దుల బతుకమ్మలతో ఊరేగింపుగా గ్రామాల సమీపంలోని చెరువులవద్ద దించి గౌరమ్మకు పూజలు చేసి చెరువులో వదిలారు. ఈ పండుగను అన్ని గ్రామాలలో ఎంతో ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**రామాయంపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక త్రినేత్ర దుర్గా యువసేన ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు ఆరవ రోజు అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహంకాళి దేవాలయం కమిటీ డైరెక్టర్ ఎర్రం ఆంజనేయులు నాగలక్ష్మి దంపుతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో గంగుల సంతోష్, రాయ వరపు కిరణ్, గొల్ల నరేష్, పెంటాజీ, రాకేష్, అజయ్, రామ్, సాయి పాల్గొన్నారు.

# ఆత్మగౌరవానికి అహంకారానికి మధ్య పోటీ

**మైనంపల్లి రోహిత్‌రావు**



మాట్లాడుతున్న మైనంపల్లి రోహిత్‌రావు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 22,ప్రభాతవార్త:** మెదక్‌నియోజకవర్గంలో జరిగే ఎన్నికలు మెదక్ ఆత్మగౌరవానికి సిద్దిపేట ఆహంకారానికి పోటీ అని మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఆదివారం మిర్జాపల్లి, మిర్జాపల్లి తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు, యువకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. ఎలాంటి రాజకీయ పదవులు లేనప్పుడే మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. తల్లి, తండ్రి లేని పిల్లలకు జిల్లా వ్యాప్తంగా 300 మంది వరకు రూ.25వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. కేవలం మిర్జాపల్లిలోనే 30 మంది వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కులను అందించినట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. రాజకీయాల్లోకి వచ్చేటప్పుడు ఐదెకరాలు లేనివాళ్లు ఇప్పుడు వేల ఎకరాలు తీసుకునే స్థాయికి ఎదగారన్నారు. అంత డబ్బు ఎక్కడి నుండి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్లు రోహిత్ మీద కాదు మెదక్ నుండి సిద్దిపేటకు తరలిపోయిన ప్రభుత్వ కార్యాలయాల మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్ నియోజకవర్గాన్ని పదేళ్ల వెనక్కి నెట్టారన్నారు. మెదక్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఎమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లక్షా 30వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు కూలిపోయే పరిస్థితికి వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలుచేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, నాయకులు శ్రీమన్నారాయణరెడ్డి, మనోజ్, క్రిష్ణాగౌడ్, గోపాల్‌రెడ్డి, సాన సత్యనారాయణ, గంగానరేందర్, పోతరాజు జనార్ధన్, జీవన్‌రావు, బోయిని అరుణ, ప్రభాకర్, బందెల సాయిలు, జీవన్, యాదవరావు, మోహన్ నాయక్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

## బిఆర్ఎస్‌లో చేరిన సూరారం గ్రామ యవకులు

**సదాశివపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని సూరారం (200 మంది), మద్దికుంట (50 మంది), వెల్టూర్(400 మంది), గ్రామాలకు చెందిన ఆయా పార్టీల యువకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో యువకులు పార్టీలోచేరగా వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఉరకలు వేస్తున్నారని చింత ప్రభాకర్ పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, అరిఫొద్దిన్, సలావోద్దిన్, ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గడ్డమీద సత్యనారాయణ, సుదర్శన్, మాణిక్, అన్వరుద్దీన్, సమీయుద్దీన్, మైనార్టీ మండల అధ్యఓఉలు నిజాముద్దీన్, సురేష్, చోటు మియా, తుంట రాజు, పాషామియా, ప్రేమానందం, విఠల్‌రెడ్డి, దశరథ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న భక్తులు

**ఝరాసంగం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మాజీ జడ్పీటిసిని పరామర్శించిన రోషన్‌రెడ్డి

**కంగ్టి, అక్టోబరు 22, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని మండల కేంద్రమైన తడ్కల్ మండలంలోని జంగి(కె) గ్రామానికి చెందిన మాజీ జడ్పీటిసి సభ్యులు రాజు పాటిల్‌ను ఆదివారం ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మహారెడ్డి రోషన్‌రెడ్డి పరామర్శించారు. రాజు పాటిల్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సికింద్రాబాద్‌లోని యశోద అసుపత్రిలో చికిత్స అందుకుంటున్న రాజు పాటిల్‌ను మహారెడ్డి రోషన్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని ఆరోగ్యపరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నిజాంపేట మండలం సర్పంచ్ జగదీశ్వర చారీ, బిఆర్ఎస్ నాయకులు వంశీధర్‌రెడ్డి ఉన్నారు.

## ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

**-కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్**



కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్

**అమీన్‌పూర్, అక్టోబర్22 ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఖాయమని ఆ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీపరిధిలోని లింగయ్య కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీ, జవహర్‌నగర్ కాలనీ, కేఎస్ఆర్ కాలనీ, ట్రైలర్స్ కాలనీలలో పర్యటించికాలనీ వాసులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకొని, జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అధికారంలోకి వచ్చిన తరువాత 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు విద్యుత్, ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. మహిళలకు రూ.2500 ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు 2 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, ట్రెజరర్ సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కౌన్సిలర్ మున్నా, జనరల్ సెక్రటరీలు రమేష్‌యాదవ్, ఎండి.సలీమ్, మహేష్, నాయకులు రవీందర్, చంద్రశేఖర్, ప్రకాష్, మురళి, విజయ్, సత్యనారాయణ, ఈశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, భిక్షపతి, మల్లేష్, చుక్కారెడ్డి, శ్రీనివాస్, సురేష్, కృష్ణ పాల్గొన్నారు.

## కాళ్లకల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



సద్దుల బతుకమ్మలతో మహిళలు

**మనోహరాబాద్, అక్టోబర్22 ప్రభాతవార్త:** మండలపరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మలను రంగు రంగుల పూలతో అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. ప్రధాన కూడళ్ల వద్ద మహిళలు బతుకమ్మలను ఒక్క చోటుకు చేర్చి ఆటపాటలతో బతుకమ్మ ఆడారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం

**న్యాల్‌కల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను హద్నూర్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ రామనాయుడు కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రంలోని నుంచి అక్రమంగా తరలిస్తున్న 42 ఫుల్ బాటిళ్లను మండలంలోని జహీరాబాద్-బీదర్ రోడ్డులో రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద వహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకున్నట్లు వివరించారు.



మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ రామనాయుడు



మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

## మైనార్టీలు హక్కుల కోసం పోరాడాలి

**పుల్కల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మైనార్టీలు హక్కుల సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని మైనార్టీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం పుల్కల్‌లో ముస్లిం వెల్ఫేర్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లోని మైనార్టీలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ ఐక్యంగాఉంటేనే హక్కులను సాధించుకునే అవకాశాలు ఉంటాయన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్న తాము కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నాయని మండిపడ్డారు. ఉమ్మడి మండలంలో నామినేటెడ్ పదవులు కాని, పార్టీ పదవుల్లో కాని సముచిత స్థానం లేదని గుర్తు చేశారు కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మకు వీడ్కోలు..



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**మెదక్ అర్బన్, అక్టోబర్22 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు ఘనంగా జరుపుకున్నారు. చివరిరోజైన ఆదివారం మెదక్ పట్టణంలో సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు.రామాలయం, జంబికుంట, బ్రహ్మణ వీధి భవాని ఆలయం, పిట్లంబేస్, దాయర, కోలిగడ్డ, నవాబుపేట. జీకేఆర్ గార్డెన్స్ తదితర ప్రాంతాల్లో ప్రధాన కూడళ్ల వద్ద మహిళలు బతుకమ్మలను ఒక్క చోటుకు చేర్చి ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. డీజే సౌండ్‌లతో యువతులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...**

మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చారు. క్యాంపు కార్యాలయ ఆవరణలో బతుకమ్మ, గౌరమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.

**వెల్దుర్తిలో...**



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**వెల్దుర్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా ఆదివారం మహిళలు ఆటపాటలతో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. వెల్దుర్తితో పాటు ఉమ్మడి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారు. తంగేడు, గునక, బంతి తీరొక్క పూలతో బతుకమ్మలను మహిళలు ప్రత్యేక శ్రద్ధతో అలంకరించారు. అనంతరం సాయంత్రం పూట ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఒక చోటుకు చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వెల్దుర్తిలోని కుడిచెరువువద్ద సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో డీజీసౌండ్, బటర్ ఫ్లై లైట్లు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసి కుటుంబ సభ్యులతో కలిసి భోజనాలు చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**జహీరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు కోలాటాలు ఆడుతూ, పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ పోటీలలో ప్రతిభ చాటిన మహిళలకు నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు నామ రవికిరణ్ స్రవంతిలు ఘనంగా సన్మానించి బహుమతులను అందచేశారు. పోటీలో మొదటి బహుమతిని కొత్త సురేఖ (5వేల నగదు, సన్మానం), రెండవ బహుమతి సూరంపల్లి వాణి (3వేలు), మూడవ బహుమతిని కొబ్బాజి జ్యోతి (2వేల నగదు), మరో ఇద్దరికి వేయి రూపాయల నగదు బహుమతిని అందించి సత్కరించారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, గాద వసుందర, అమృత జాజిలు వ్యవహరించారు. కార్యక్రమంలో మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మ్యాడమ్ పద్మ, ఉపాధ్యక్షులు ర్యగాల వీరమణి, మంకాల్ లత, కోశాధికారి బెజుగం సుప్రియ, మహిళా సభ్యులు సంఘం ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, ఉపాధ్యక్షులు కె బాల్‌చందర్, యం శ్రీనివాస్, జి పాండయ్య, కల్చరల్ ప్రోగ్రాం ఇంచార్జి ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మొదటి బతుకమ్మ బహుమతిని అందచేస్తున్న మాజీ కౌన్సిలర్



కంగ్టిలో అంబేద్కర్ కూడలి వద్ద బతుకమ్మ సంబరాలు

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కంగ్టి, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కంగ్టిలోని అంబేద్కర్ కూడలి వద్దకు గ్రామస్థులు బతుకమ్మలను తీసుకొచ్చి పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కంగ్టి సర్పంచ్ సుగణ గంగాధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

**చౌటకూరు మండలంలో...**



బతుకమ్మల చుట్టూ ఆటపాటలు ఆడుతున్న మహిళలు

**చౌటకూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త:** చౌటకూరుతో పాటు మండలంలోని సరాపల్లి, సుల్తాన్‌పూర్, కొర్పల్, ఉప్పరగూడెం, బద్రిగూడెం, బొమ్మారెడ్డి గూడెం, పోచంపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం బతుకమ్మ పండగను మహిళలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో బతుకమ్మల నిమజ్జనానికి సర్పంచ్‌లు తగు సౌకర్యాలు (చెరువ కట్టల వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు) కల్పించారు. పోలీసులు గ్రామాల్లో బందోబస్తును నిర్వహించారు. చౌటకూరులో సర్పంచ్ వీరమణి బతుకమ్మను ఎత్తుకుని అందరితోకలసి సంబరాలు జరుపుకున్నారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయాగ్రామాల్లో రంగు రంగు పూలు, కాగితాలతో అందంగా బతుకమ్మను అలంకరించుకుని తోటి మహిళలు, బాలికలతో కలిసి చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ, బంగారు బొమ్మ దొరికేనమ్మ ఈ వాడలోన అంటే ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ, కోలాటాలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ఆదివారం బతుకమ్మ పాటలతో అలరారాయి.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం సద్దులబతుకమ్మ వేడుకలను మహిళలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుపూలు, కాగితాలతో బతుకమ్మలను అందంగా పేర్చుకుని గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, నవరాత్రుల పురష్కరించుకుని ప్రతిష్టించుకున్న అమ్మవారి మండపాల వద్ద సామూహికంగా మహిళలు ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.

**టేక్మాల్ మండలంలో...**



ఆడపడుచులు బతుకమ్మ ఆడుతున్న దృశ్యం

**టేక్మాల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని బొడ్మట్‌పల్లి, టేక్మాల్, కాద్లూర్, ఆయా గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంప్రదాయం ఉట్టి పడేలా ఆడపడుచులు బతుకమ్మలకు రంగు రంగు పూలతో అందంగా పేర్చి నూతన వస్త్రాలు ధరించి పంచాయితీల అవరణంలో గ్రామ ప్రధాన కూడళ్ళలో బతుకమ్మలను పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అనే రకరకాల బతుకమ్మ పాటలను పాడుతూ ఆటలాడారు. వీరి ఆటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సమీపంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి..చల్లంగా దీవించి పొయిరా బతుకమ్మ అంటూ వేడుకున్నారు.

**సదాశివపేటలో...**

**సదాశివపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:** బతుకమ్మ పండగను పురస్కరించుకుని పట్టణంలోని శ్రీసంగమేశ్వర ఆలయంలో మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ సతీమణి చింత అరుణ పాల్గొని మహిళలను ఉత్తేజపరిచారు. కార్యక్రమానికి హాజరైన చింత అరుణను 20వ వార్డు కౌన్సిలర్ ఆకుల శివకుమార్ మంజుల దంపతులు సత్కరించారు. కార్యక్రమంలో అర్చకులు మోహన్‌రావు, శంకర్‌రావు, నారాయణరావు, 19వ వార్డు మాజీ కౌన్సిలర్ బలరాం రాజు, ఆలయ కమిటి సభ్యులు మారపల్లి శివకుమార్, పూర్ణచందర్, సుధాకర్, పరమేశ్వర్, రాంరెడ్డి, సాయి, సుబ్రహ్మణేశ్వర రావు, మణికంత వీరేందర్, మణిదీప్, ప్రణీత్, శ్రీవాత్సవ్, మహిళా మండలి సభ్యులు లీలావతి, జయంతి, నాగ శైలజ, స్వప్న, నీరజ, కిరణ్మయి, అన్నపూర్ణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న పులిమామిడి రాజు

**సదాశివపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని ప్రతిష్ఠించుకుని నిత్య పూజలు చేస్తున్న దుర్గా భవాని అమ్మవారిని దుర్గాష్టమి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని మద్దికుంట, మల్కాపూర్ తదితర గ్రామాల్లోని అమ్మవారిని రాజు దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో పులిమామిడి రాజును ఉత్సవ కమిటి నిర్వాహకులు ఘనంగా సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పవన్, రమేష్, యాదగిరి, పిఎంఆర్ యువసేన నాయకులు, ఉత్సవ కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.

## చింత ప్రభాకర్‌కు తుల్జాభవాని ప్రసాదం

**సదాశివపేట, అక్టోబరు 22, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ భారీ మెజార్టీలో విజయం సాధించేలా దీవించాలని కాంక్షిస్తూ సొసైటీ వైస్ చైర్మన్ పాండు నాయక్ మహారాష్ట్రలోని తుల్జాపూర్‌లో కొలువున్న తుల్జా భవాని మాతను పాదయాత్రగా వెళ్లి దర్శించుకున్నారు. తుల్జాపూర్‌లో అమ్మవారిని దర్శించుకుని తిరిగి సదాశివపేటకు చేరుకున్న పాండు నాయక్ ఆదివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో చింత ప్రభాకర్‌కు అమ్మవారి ప్రసాదాన్ని అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అరిఫొద్దిన్, నాయకులు ఖామిల్, నరేష్, రోషన్ హాలీం, బాబా, ఎస్ వినోద్, ఎస్ వేవ్య, ఎస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



చింత ప్రభాకర్‌కు తుల్జా భవాని మాత ప్రసాదాన్ని అందచేస్తున్న పాండు నాయక్